


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 16 ఆగష్టు 2025






# కూటమి పాలనకు మహిళల రైట్ రైట్...

- స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన చమర్తి,
- రాజంపేటలో మహిళా ఉచిత బస్సుల ప్రయాణం ప్రారంభం
-మహిళ పక్షపాతిగా కూటమి ప్రభుత్వం
-రైట్ రైట్ అంటూ కూటమికి మహిళల మద్దతు,,,
-హర్షం వ్యక్తం చేసిన మహిళలు,,,

## -మహిళలలే మహారాణులు



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కూటమిపాలనకు ఆంధ్ర రాష్ట్ర మహిళలు రైట్ రైట్ అంటూ సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం కూటమి ప్రభుత్వంఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తూ రైట్ రైట్ అంటూ రాజంపేటలో బస్సులు ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకాల హామీల అమలులో భాగంగా శుక్రవారం రాజంపేట బస్టాండులో మహిళలకు ఉచిత బస్సుల ప్రయాణం ప్రారంభించారు. ఇందు కోసం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చమర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 8500 బస్సులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం మహిళ పక్షపాతి అని కొని యాడారు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాల కింద చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీపం 2 పథకాన్ని ప్రవేశ పెట్టి సంవత్సరానికి మూడు సీలిండర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రతి మహిళను లక్షలాదికారులు చేయాలని డ్వాక్రా సంఘాలను మిగతా 2లో



## కన్నులపండువగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం నాడు కన్నుల పండువగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా మిగతా 2లో



## రైట్...రైట్..

## స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి

-రాష్ట్ర వ్యాప్తంగా 8500 బస్సులు కేటాయింపు
-జిల్లా వ్యాప్తంగా 235 బస్సులు కేటాయింపు
-మహిళ పక్షపాతి టిడిపి ప్రభుత్వం
-డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసింది చంద్రబాబు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలహామీల అమలులో భాగంగా శుక్రవారం రాయచోటి బస్టాండులో రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి ఉచిత బస్సులను ప్రారంభించారు. ఇందుకోసం పల్లె వెలుగు, మిగతా 2లో






## స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి



**(మొదటి పేజీ తరువాయి)** అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులను కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 235 బస్సులను కేటాయించారు. ఈ సందర్భంగా బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 8500 బస్సులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం మహిళ పక్షపాతి అని కొని యాడారు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాల కింద చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీపం 2 పథకాన్ని ప్రవేశ పెట్టి సంవత్సరానికి మూడు సీలిండర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రతి మహిళను లక్షలాదికారులు చేయాలని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ 3 వేలు ఉండేదని కానీ తెలుగు దేశం ప్రభుతం 4వేలు ఫింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం కింద ప్రయాణించే మహిళలకు జీరో టిక్కెట్ ఇచ్చి గమ్య స్థానాలకు చేర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మందికి తల్లికి వందనం కింద 13 వేలు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పల్లెలకు తిరిగే బస్సులను ఎసీ బస్సులుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిపో మేనేజర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బోనముల ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

**ఈ బస్సులలో నో ఎంట్రీ...**

స్త్రీ శక్తి పథకంలో నాన్ స్టాప్ బస్సులు, అంతరాష్ట్రాలకు వెళ్లే బస్సులు, సూపర్ లగ్జరీ బస్సులు, అల్ట్రా డీలక్స్ బస్సులు, ఎసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఉండదు. అదే విధంగా ఘాట్ ఉండే ప్రాంతాలకు వెళ్లే బస్సులకు ఉచిత ప్రయాణం ఉండదు. పైన తెలిపిన బస్సులలో ప్రయాణం చేయాలంటే ఖచ్చితంగా టిక్కెట్ కోనాల్సిందే. ఈ విషయాన్ని ప్రయాణీకులు గమనించాల్సి ఉంటుంది.

**గుర్తింపు కార్డు తప్పని సరి...**

తెలుగు దేశం ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద 5 రకాల బస్సులలో మాత్రమే ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్, సీటి అర్ధనరీ బస్సులలో ఎక్కడి నుంచి అయిన ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు. ఉచిత బస్సుల్లో ప్రయాణించే మహిళలు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఎదో ఒక గుర్తింపు కార్డు తప్పని సరిగా చూపించి ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

**డ్రైవర్లు, కండెక్టర్లకు శిక్షణ..**

స్త్రీ శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు అధికారులు ఇప్పటికే డ్రైవర్లు, కండెక్టర్లకు శిక్షణ ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. డ్రైవర్లు, కండెక్టర్లు ప్రయాణీకుల పట్ల ఏ విధంగా నడుచుకోవాలి, ప్రభుత్వ మార్గదర్శకాలను ఎలా అమలు చేయాలన్న దానిపై కూడా డ్రైవర్లు, కండెక్టర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.







# కన్నులపండువగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు










**(మొదటి పేజీ తరువాయి)** పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎస్పీ విద్యాసాగర్ నాయుడులతో కలసి ఓపెన్ టాప్ వాహనంపై ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ వేడుకలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివిధ విభాగాలకు చెందిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## కూటమి పాలనకు మహిళల రైట్ రైట్

**(మొదటి పేజీ తరువాయి)**బలోపేతం చేశారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ 3 వేలు ఉండేదని కానీ తెలుగు దేశం ప్రభుతం 4వేలు ఫింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు.మహిళా పక్షపాత ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ఉండగా ఉండాలని ఆయన సందర్భంగా కోరారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వానికి మహిళలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని, భవిష్యత్తులో కూడా మహిళలను మహారాణులుగా చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం బస్సులో 10 కే.మీర ప్రయాణించి మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**థాంక్యూ ముఖ్యమంత్రి గారు,,,**

తమకు బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించినందుకు మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్రధాన రవాణా అయిన బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడం వలన తమకు ఎంతో మేలు జరుగుతుందని, ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ మద్దతు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన, ఆర్టీసీ డిపో మేనేజర్, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న జయ సూర్య నాయక్



**సుండుపల్లె మేజర్ న్యూస్:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన గడచిన కాలంలో ఉత్తమ సేవలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న వారిలో సుండుపల్లె మండల పంచాయతీరాజ్ జేఈ జయ సూర్య నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా జై సూర్య నాయక్ మాట్లాడుతూ ఉద్యోగంలో తమ నిబద్ధతను గుర్తించి తమకు ప్రశంసా పత్రాన్ని అందజేసిన సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉత్తమ సేవలు అందించడం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్యామలాంబకు శ్రావణమాస శుక్రవారం పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండల కేంద్రంలోని నడిబొడ్డులో వెలసిన భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో శ్రావణ శుక్రవారం ,పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, లుఅమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం కుంకుమార్చన శుక్రవారం విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. పూల అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింహ వాహనాలు అమ్మవారి ఎదుట అమర్చి అమ్మవారి అలంకారాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు అందజేశారు.

## పత్తి ప్రత్యూష మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు:లక్ష్మీగారి పల్లి వైఎస్ఆర్సిపి నాయకులు పత్తి పెంచలయ్య సతీమణి ప్రత్యూష అకస్మాత్తుగా మృతి చెందడంతో ఈరోజు ఉదయం స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతినీ తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న వైద్య సిబ్బంది



**సుండుపల్లె మేజర్ న్యూస్:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి డిఎంహెచ్వో కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ లక్ష్మీనరసయ్య చేతుల మీదుగా గడచిన కాలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా వైద్య అధికారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న వారిలో సుండుపల్లి మండలం రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న ఎంపీహెచ్వో వీరనారాయణ,సి హెచ్ ఓ సాల్మహాన్, సుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న సిహెచ్ఒ జోష్ణ లు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకున్న వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఉద్యోగంలో తమ నిబద్ధతను గుర్తించి తమకు ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్యకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉత్తమ సేవలు అందించడం కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే ఇండియాకు స్వాతంత్రం**

**-హెచ్ ఎస్ భావన**





**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్. భావన ఆధ్వర్యంలో శుక్రవారం ఆగస్టు 15 తేది న 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమలు చేపట్టేరు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హెచ్ ఎస్. భావన మాట్లాడుతు మన పూర్వికులు ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగానే నేడు మనం స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నమన్నారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిష్ కాలం నుంచి మనకు విముక్తి లభించి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అమరజీవి పొట్టి శ్రీరాములు, నెహ్రూ, సరోజినీ నాయుడు, పట్టాభి సీతా రామయ్య, ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి, అల్లూరి సీతారామరాజు లు స్వాతంత్రం కోసం పోరాడి తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా స్వతంత్రం కోసం వీరులను ఇచ్చిందని వారిని వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదాన్నారు. రాజంపేట ప్రాంతం నుంచి కూడా ఎర్రగుడి ఆదినారాయణ రెడ్డి కూడా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈరోజు స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిం చుకుంటున్నామంటే వీరందరి త్యాగ ఫలితమేనని చెప్పారు. అనంతరం పుల్లంపేట కస్తూర్బ పాఠశాల మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీధర్ రావు, తాసిల్దార్ పీరు మున్ని,సి సికిరణ్ కుమార్ లతోపాటు రాజంపేట డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన తాసిల్దార్లు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజంపేట తహసిల్దార్, ఊటుకూరు వీఆర్వోకు అవార్డు






**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజంపేట మండల తాసిల్దార్ పీరు మున్ని, ఊటుకూరు వీఆర్వో శివరాజ్ కి ఉత్తమ ప్రశంసా అవార్డు దక్కింది. ఈ అవార్డును రాజంపేట సబ్ కలెక్టర్ భావన తాసిల్దార్ కు అందజేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తాను తాసిల్దార్ గా రాజంపేటలో బాధ్యతలు చేపట్టి నుంచి విధుల్లో ఎంతో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపడుతూ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తనకు ఈ అవార్డు దక్కిందని, ఇందుకు తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాగే విధుల్లో ఎప్పటికీ నిక్కచ్చిగా పనిచేస్తానని ఆమె తెలిపారు. అలాగే ఊటుకూరు వీఆర్వో శివరాజ్ కి కూడా సబ్ కలెక్టర్ భావన ఉత్తమ ప్రతిభ అవార్డును అందజేశారు.

# ఘనంగా పంద్రాగస్టు జెండా పండుగ





**చిట్వేలి, మేజర్ న్యూస్:** దేశభక్తి చాటుకుంటూ ప్రభుత్వ కార్యాలయాలు పై మూడు రంగుల జెండా రెపరెపలాడింది పంద్రాగస్టు జండా పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం, 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చిట్వేలి తహసీల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ స్పందన రెడ్డి, వారి సిబ్బందితో కలిసి జండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద గౌరవ వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్పందన మాట్లాడుతూ ఎందరో త్యాగఫలం మనకు ఈ స్వతంత్ర దినోత్సవం అని ఆమె వెల్లడించారు. అక్కడికి విచ్చేసిన విద్యార్థులుకు ఆమె స్వాతంత్ర దినోత్సవం ఎలా వచ్చిందో వివరించారు. చిట్వేలి పోలీస్ స్టేషన్లో ఎస్సై జి నవీన్, ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి మువ్వన్నల జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అధికారి ఏవో మరి కొందరితో కలిసి జండా వందనం నిర్వహించారు. డప్పు వాయిద్యంతో కళాకారుడు సమరయోధులను కొనియాడారు. పశువుల ఆసుపత్రి వద్ద డాక్టర్ వీరభద్ర రెడ్డి వారి సిబ్బందితో కలిసి మువ్వన్న ల జెండాను విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వెంకట చలపతి, వారి సిబ్బందితో కలిసి కార్యాలయం ఎదుట జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం మనం జెండా ఎగరేస్తున్నప్పుడు, మనకు ఆ స్వాతంత్రం అందించడానికి కష్టపడిన ఎంతో మంది వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదు బాధ్యత కూడా మన ప్రాంతం మన ప్రజల భవిష్యత్తు కోసం కృషి చేయడం మనందరి కర్తవ్యం. ప్రజల మద్దతు ఉంటే ప్రతి లక్ష్యం సాధ్యం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుతో పాటు టిడిపి మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, అనంత రాజు పేటకు చెందిన ఆకేపాటి సుకుమార్ రెడ్డి విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

**వైసీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి**



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం,ఎంపిడిఓ ఆఫీస్ పలుకార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేసిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజరెడ్డిఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు , జడ్పిటిసి రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, మాజీ ఎంపీటీసీ బత్తిన ఆనంద్ , సర్పంచ్ అర్వి రమణ,ఎంపీటీసీ లు రౌఫ్, మహేష్ రెడ్డి, ఆంజ నేయులు, లత, ఫరూఖ్, వార్డ్ మెంబర్ కరుముల, శంకరయ్య, కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, రెడ్డియ, రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**విజ్ డమ్ విద్యాసంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**రైల్వేకోడూరు మేతన్యూస్** : రైల్వేకోడూరు స్థానిక గాంధీనగర్, కోత్త బజారు నందలి విజ్ డమ్ విద్యాసంస్థల నందు 79వ స్వాంత్రత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు ఎస్సై శోభ ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శోభ



మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమునికి విజ్ డమ్ విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రదీప్ అధ్యక్షత వహించి జాతీయ సమైక్యత, జాతీయ నాయకుల త్యాగాలను పిల్లలకు వివరించారు . ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఛైర్మెన్ ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ మదన్ మెహన్ , ప్రిన్సిపాల్ ప్రియాంక, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : ఓబులవారిపల్లి మం



డలం కొర్లకుంట గ్రామం పంచాయతీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జయరాజు ఆధ్వర్యంలో మాల మహానాడు ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో 79 వస్వాతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు విచ్చేసినటువంటి బిజెపి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి, పుల ప త్తూరు రామసుబ్బారెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,కన్నా, తిప్పనమని ,మోడీ శ్రీనివాసులు ,రక్షిత్ గ్రామస్తులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులకు గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి**




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ ఆఫీస్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 5 మం





డలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్డీఏ కూటమి నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మనం జెండా ఎగరేస్తున్నప్పుడు, మనకు ఆ స్వాతంత్రం అందించడానికి కష్టపడిన ఎంతోమంది వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడమే వారికి నిజమైన నివాళి" అన్నారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదు, బాధ్యత కూడా మన ప్రాంతం, మన ప్రజల భవిష్యత్తు కోసం కృషి చేయడం మనందరి కర్తవ్యం. ప్రజల మద్దతు ఉంటే ప్రతి లక్ష్యం సాధ్యం అవుతుంది అని అన్నారు.



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు పాల్గొని మువ్వెన్నల జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక మండలం లోని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంపీడీవో కార్యాలయం, ఎంఆర్ఓ కార్యాలయం నందు దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వారందరినీ రూపానందరెడ్డి, అరవ శ్రీధర్ లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోఎంఆర్ఓ కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని మన ఊరు మన మండలం మన నియోజకవర్గం అభివృద్ధే మనకు నిజమైన గౌరవం అని అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రైల్వే కోడూరు మునుపెన్నడూ చూడని అభివృద్ధిని చూస్తోందని రాబోయే రోజుల్లో కూడా ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన తెలిపారు. అదేవిధంగాఅరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే మా బలం అని రైల్వే కోడూరు అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలోఅవసరమైనసౌకర్యాలుఅందించడానికి కట్టుబడి ఉన్నామని స్వాతంత్ర్య దినోత్సవం మనందరికీ కొత్త



ఉత్సాహాన్నినింపాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,ఎంపీడీవోకార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.



**సంబేపల్లి మేజర్ న్యూస్** : 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో వాడవాడలా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంబేపల్లి తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో రామ చంద్ర, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై భక్తవత్సలం జెండా ఎగురవేశారు. సంబేపల్లి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ,,హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, తేజ స్కూల్ నందు కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి దేవపట్ల ,సంబేపల్లి సహకార సొసైటీల నందు అధ్యక్షులు కోటిరెడ్డి శివప్రసాద్ రెడ్డిలు జాతీయ జెండానుఎగరవేసిశుభాకాంక్షలుతెలియజేశారు. సంబేపల్లి తేజ స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర కోసం పోరాడిన మహనీయుల వేషధారణతో జాతీయ రహదారిపై ర్యాలీ ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు మిఠాయిలు పంచి ఒకరికొకరు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ గళం మండిపల్లి సిద్ధారెడ్డి, సుబ్బరాజు యాదవ్ ,శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర నాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

**వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో**



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** : రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులును స్మరించుకుని, వారి బాటలో నడవాలని వారు ప్రతినబూనారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్ అలీ, సీనియర్ నాయకులు అష్రఫ్ ఆలీఖాన్, కౌన్సిలర్లు కొలిమి ఛాన్ బాష, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, రియాజ్,స్టేట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ అలీ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్ , మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, కోఆప్షన్‌హజరత్‌ఖాదర్‌వలీ,జయచంద్రా రెడ్డి, ఇన్నా ముల్లా, రైతుమిత్ర ఖాదర్ బాష,గువ్వల జగదీష్, పట్టణ ప్రచారకార్యదర్శివైఎస్ఆర్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని స్థానిక శ్రీ నలంద పాఠశాల యందు ఆగస్టు 15 శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారిని ఫణి రాజకుమారి విచ్చేసి జెండాను ఎగరవేశారు, వీరు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంతో సాధించిన స్వాతంత్ర్యం ఈరోజు స్వేచ్ఛగా అనుభవిస్తూ ఎంతో ప్రగతిని సాధించామన్నారు. అలాగే పాఠశాల కరెస్పాండంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ 1857 లోనే స్వాతంత్ర ఉద్యమం శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి గారితో మొదలై గాంధీ, వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్, లాలా



లజపతి రాయ్ లాంటి ఎందరో మహానుభావులు పోరాడి స్వాతంత్రాన్నిసాధించారనివారు అన్నారు. పాఠశా ల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ మన జాతీయ త్రివర్ణ ప్రతాకాన్ని మన తెలుగువారైన పింగళి వెంకయ్య రూపొందించారని కాషాయవర్ణం -సౌర్యానికి, తెలుపు - శాంతి,సత్యానికి,ఆకుపచ్చ -భారతదేశ పాడి పంటల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయని వార న్నారు. అలాగే రిటైర్డ్ సీఈఓ కోఆపరేటివ్ బ్యాంక్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులే ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన దేశభక్తి గీతాలాపనలు, కోలాటం మరియు సాంస్కృతిక కార్యక్రమాలుచూపరులనుఆకట్టుకున్నాయని వారు తెలిపారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలం మాధవరం-1 బస్టాండు కూడలి నందు పార్వతీపురం యస్.పి.బి.వి.డి సభా హైస్కూలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్వతీపురం



యస్.పి.బి.వి.డి పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు మాధవరం-1 బస్టాండు వరకు జాతీయ జెండాలతో పలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ర్యాలీగా దేశభక్తి గీతాలను ఆలపిస్తూ చేరుకున్నారు అనంతరం ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దుక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా జెండానుఎగురవేశారు. ఈసందర్భంగా పలువురు చిన్నారులుదేశభక్తి గేయాలకు నృత్యం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేరువ మధు సూదన్, మేరువ జయరామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేయడం వల్ల ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అలాగే వారిని మరవకుండా వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకునిప్రతి ఏటా ఈస్వాతంత్ర్యవేడుకలు జరుపుకుంటు న్నామని అన్నారు కార్యక్రమంలో యన్.డి.ఏ కూటమి నాయకులు , విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణం లోని గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయం కార్యాలయంలో ఈవో ప్రసాద్ రావు, శానిటజరీ ఇన్స్పెక్టర్ శివ శంకర్ రాజు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, హేమరాజ్, కరీముల్లా, పంచాయతీ కార్యాలయం సిబ్బంది వార్డ్ మెంబర్లు, అందరూ పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ.. 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులందరూ పాల్గొనడం జరిగినది.




## స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముక్కాసాయివికాస్ రెడ్డి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** వత్తలూరు జెడ్.పి. హెచ్ స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి స్కూల్ కు అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తామని హామీ ఇచ్చిన అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లంపేట మండలం వత్తలూరు స్కూల్‌లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, స్వాతంత్ర్య సంగ్రామాన్ని ప్రతిబింబించే నాటికలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులుస్వాతంత్రదినోత్సవం ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు



చేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు అరవ శ్రీధర్ ముక్కా సాయి వికాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ"పిల్లలకు సరైన విద్య, మంచి వాతావరణం కల్పించడమే మన అసలు దేశభక్తి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాలు మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తున్నాం. రైల్వే కోడూరునియోజకవర్గంప్రతిపాఠశాలలో సౌకర్యాలు పెంచి, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా పనిచేస్తాం" అని తెలి పారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ" నేటి పిల్లలే రేపటి భవిష్యత్తుకు మూలస్తంభాలు. వారికి స్వేచ్ఛ విలువ,స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాల గాథలు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. చదువుతో పాటు క్రమశిక్షణ, సేవా భావంపెంపొందించుకోవాలి" అని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, ఎం.ఈ. ఓ చక్రధర్ రాజు, జగదీశ్వర్ రెడ్డి,భీముశేఖర్ రెడ్డి, ఆకేపాటి మణిరెడ్డి, నీలి ఈశ్వరయ్య, నర్సాపురం శివాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో ముగ్గురు ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపిక



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మండలంలో ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు రెవిన్యూ అధికారులకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు వరించాయి. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పౌర సరఫరాల శాఖలో సిఎస్డిటిగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయ్ కుమార్ రెడ్డికి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో కలికిరి 4 వీఆర్వో శిల్పకుమారి కలికిరి1 వీఆర్వో ప్రసాద్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గిరి ఉత్తమప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిచేఉత్తమసేవ ప్రశంస పత్రాలు అందుకోవడం గర్వకారణంగా ఉందని ఆనందంవ్యక్తంచేశారు. పురస్కారంవరించడంవిధినిర్వహణలో మరింత బాధ్యతగావ్యవహరించిప్రజలకుమరింతసేవ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా జెండా పండుగ




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం మాసాపేటలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కడప జిల్లా ఎ.జి. యం రమణయ్య ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ (సి.బి. ఎస్.సి) పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్.ఐ. పి మహబూబ్ బాషా, ప్రిన్సిపల్ భారతి, వైస్ ప్రిన్సిపల్స్ జీవానందం పాల్గొన్నారు. అనంతరం సెలినాతో కలిసి ఆయన మువ్వన్నెల పతాకాన్ని ఎగుర వేశారు. అంతకుముందు ఆయన శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు విద్యావేత్త స్వర్గీయ డాక్టర్ బి.ఎస్ రావు పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. బహుమతుల ప్రదానోత్సవం అనంతరంఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎన్నో ఏళ్ళు పోరాడి తమ జీవితాలను ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో దేశభక్తి నింపు కుని బాధ్యతగలపౌరులుగా మంచి గుర్తింపుపొందాలని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన పిల్లలు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణ మంతా ఆహ్లాదకరంగా శోభా యమానంగా పండుగవాతావరణంతలపించారు. జెండా పండుగ ప్రాధాన్యత గురించి ఉపాధ్యా యులు పిల్లలప్రసంగిం చారు. అనంతరంపిరమిడ్ వ్యాయా మాలు సాంస్కృతిక కార్యక్రమా లతో పిల్లలు చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్స్ డీన్లు ఇన్చా ర్జిలు ఏ.వో లతోబాటు ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రశంసనా పత్రం అందుకున్న కలకడ ఎస్ఐ రామాంజనేయులు

**కలకడ, మేజర్‌న్యూస్ :** కలకడ మండల ఎస్సై రామాంజులు కు ఉద్యోగరీత్యా ఉత్తమంగా పనిచేసినందుకు ఈరోజు పంద్రాగస్టున, ఫర్ డే గ్రౌండ్లోజరిగిన కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా ఎస్పీ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసనా పత్రాన్ని తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు ఉద్యోగంలో చాలా అవసరమని అవార్డుల వల్ల ఇంకా ఉత్తమంగా పనిచేయడానికి ఉత్సాహంగా ఉంటుందని తెలియజేశారు.



## తోట గురునాథ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం

### జిల్లా మంత్రి,కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కు కబ్ మాస్టర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం రవాణా, క్రీడా మరియు యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా తోట గురునాథ రెడ్డి ఉత్తమ సేవా పురస్కార ప్రశంసాపత్రం అందుకున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఒక కబ్‌మాస్టర్‌గా యువ కబ్ స్కౌట్‌లకు మార్గనిర్దేశం చేయడం, డెన్ అండ్ ప్యాక్ సమావేశాలను జరపడము, విద్యార్థులలో సేవాభావం పెంపొందింపచేయ డము, జిల్లా వ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగానికి విశిష్ట సేవలు అందించడం, కబ్‌మాస్టర్ డెన్ లీడర్‌లతో కలిసి పనిచేస్తూ వారికి సరైన శిక్షణ, సహకారం ఇవ్వడం మొదలైన కార్యక్రమాలను అన్నమయ్య జిల్లాలో దిగ్విజయంగా నిర్వహించడానికి ఈయన విశేషమైన కృషి చేశారు. ఫలితంగా అనేకమంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయడం జరిగింది. ప్రస్తుతం గుర్రంకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా అంకితభావంతో పనిచేస్తూ, జిల్లా వ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యాప్తికి కృషి చేశారు. గతంలో ఈయన చేసిన విశేషమైన సేవలకు గాను 2023 లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా గురునాథ రెడ్డిని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి మార్ల ఓబుల్ రెడ్డి అభినందించారు.

## మంత్రి , ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కె.వి పల్లి ఎస్సై



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** 79వస్వాతంత్రదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం రాయచోటిలో ఎస్పీ కార్యాలయం ఆవరణంలో మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన నందుకు పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ పనిచేస్తున్న వి. చిన్న రెడ్డప్ప శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చిన్న రెడ్డప్ప ఎస్సైగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తన సిబ్బందితో కలిసి రాత్రివేళల లో గస్తి తిరిగారు. మారుమూల అడవి ప్రాంత మైన జిల్లెల్ల మంద, దేవాండ్లపల్లి, గాలి వారి పల్లి, పించా ప్రాంతాలలో తిరిగి నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కు పాదం కోడి పందాలు, పేకాట రాయుళ్లపై ఉక్కు పాదంమోపారు. కుటుంబగొడవలతోపోలీస్ స్టేషన్ వచ్చినప్పుడు బాధితులను సావధానంగావారిమాటలనువినికౌన్సిలింగ్ఇచ్చిపంపేవారు. ఈ సందర్భంగా చిన్నరెడ్డప్పమాట్లాడుతూనాకు అవార్డు రావడం అంటే నాపై బాధ్యత మరింత పెరిగిందని అధికారుల నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు.

## నాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం

ఎమ్మార్వో శివకుమార్



**పీలేరు మేజర్ న్యూస్ :** బ్రిటిష్ పాలకులను వారి దేశానికి తరిమికొట్టి మన భారతదేశానికి 1947లో స్వాతంత్ర దేశంగా చేయుటకు ఎందరో మహానుభావులు ఎందరో ప్రాణాలను సహితం లెక్కచేయకుండా పోరాడి ప్రాణాలను అర్పించి వారి త్యాగ ఫలితమే నేటి 79వ స్వాతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నామని పీలేరు మండల రెవెన్యూ అధికారి శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణంలో 11వ అదనపు జడ్జి ఎం మహేష్, పిడిఎం ఎస్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో శివ శకర్, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో శివకుమారి, సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పి నరేష్, పంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జి కార్యదర్శి పి లతీఫ్ ఖాన్, ఆర్టీసీ డిపోలో వి నిర్మల, ఎక్సైజ్ కార్యాలయంలో వి సుబ్బారెడ్డి, ఎంఐఐ కార్యాలయంలో విజయ కుమారి, కార్యాలయంలో గురు ప్రభాకర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వైవి రమణ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## పీలేరు డివిజన్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డికి ఉత్తమ అవార్డు

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు డివిజన్ ఏపీఎస్ పి డి సి యల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి కి ఉత్తమ అవార్డు వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుపతి సూపరింటెంట్ ఇంజనీర్ కె సంతోష్ రావు డైరెక్టర్లు అయూబ్, గురువయ్య చేతుల మీదుగా ఉత్తమ ఏడీఈగా అవార్డును అందుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి ఏడిఈ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తన పరిధిలోని కిందస్థాయి అధికారులతో ప్రతి దినం సమావేశపరిచి విద్యుత్ బకాయిలను 100%వసూలుచేశారని, లో వోల్టేజ్ సమస్యలను తీర్చారని మదనపల్లి రోడ్డు లోని రైల్వే స్టేషన్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు ఆర్‌ఓబి పనులు జరుగుతున్నందునవిద్యుత్‌స్తంభాలనుమార్చుటలోకీలకపాత్ర పోషించారు. ఆదిశనివారాలలోవిద్యుత్‌సరఫరాపనివేళలను పత్రికల ద్వారా ముందస్తు సమాచారంఇచ్చితెలిపారు.అవసరమైనచోటసబ్‌స్టేషన్‌లనునిర్మించి చుటకుకృషి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవార్డు రావడం అంటే బాధ్యతఎక్కువైందనిపైఅధికారులనమ్మకాన్నివమ్ముచేయననిఆయన తెలిపారు.



## మిట్స్ యూనివర్శిటీలో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

– హాజరైన చాన్సులర్ అండ్ ఫౌండర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ చాన్సలర్ అండ్ ఫౌండర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హాజరై పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందుతున్నాదని,విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సంవత్సరము మనం మరువలేనిదని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ స్థాయికి వెళ్లడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. తమ యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు సకాలంలో ట్రెనింగులు ప్లేసెమెంట్స్ మరియు ఇతర దేశాలలో చదివే ఉన్నతమైన అవకాశాలు ఎన్నో ఉన్నాయని సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలకు ఎంతో మంది అధ్యాపకులు ఇతర రాష్ట్రాలనుంచి మరియు దేశాల నుంచి ఇక్కడకు వచ్చి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని అదేవిధంగా విద్యార్థులు ఇతర దేశాల నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నారన్నారు. యూనివర్సిటీని గ్లోబల్ స్థాయికి తీసుకువెళ్లడానికి ఎంతో కృషి చేస్తున్నా మన్నారు. విద్యార్థుల ఇతర దేశాలలో ఇంటర్నషిప్స్ చేయడానికి వెళ్లాలని,టెక్నాలజీపై జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులుఅధ్యాపకులు పరి శోధనలలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యకమంలో యూనివర్సిటీ ప్రో ఛాన్సులర్ నాదెళ్ల ద్వారకనాథ్, ఇంచార్జి వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్, ఫిసికల్‌డైరెక్టర్‌దామోదరన్,ఎన్.ఎస్.ఎస్ లెఫ్టనెంట్‌డాక్టర్‌నవీన్‌కుమార్,ఇంగ్లీష్‌విభాగాధిపతి డాక్టర్‌సమీనా,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ తత్వం మానవాళికి మార్గదర్శకం

మానవత్వంలో దైవత్వాన్ని దర్శింపజేసిన కృష్ణావతారం - కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విజయవంతమైన జీవితం కోసం ధర్మమార్గంలో పయనించాల్సిన అవసరం ఎంతో ముఖ్యమైందని,శ్రీ కృష్ణుని అవతారం ఇందుకు సజీవ ఉదాహరణగా నిలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత అనే భగవద్గీతా వాక్యాన్ని ఉదహరించారు. ధర్మం క్షీణించినపుడు తన అవతారంతో భూమిపై దివ్యతను ఆవిష్కరించి, జగత్తుకు మార్గనిర్దేశం చేసిన దైవ అవతారమే శ్రీకృష్ణుడని పేర్కొ న్నారు. కేవలం ఓ దేవుడిగాకాకుండా, ఓ సమగ్ర వ్యక్తిత్వం, తత్త్వవేత్త, నాయకుడు, యోధుడు, మిత్రుడు, మరియు దార్శనికుడిగా కృష్ణుడు సమాజాన్ని ఏకాలంలోనైనా



ప్రభావితం చేస్తు న్నారన్నారు. ప్రేమ, స్నేహం, ధర్మం, శాంతి, సహనం, నాయ కత్వం, ప్రకృతి ప్రేమవంటివిలువల సమాహారమే శ్రీకృష్ణతత్వమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడి జీవితంలోని ప్రతిఘట్టంమానవునికిమార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం, అనిశ్చితి లో ఉన్నవారికి దిశ, భయాల్లో ఉన్నవారికి బలం ఇచ్చే పేరు శ్రీకృష్ణుడిదన్నారు. పరస్పర ప్రేమ,సామరస్యం, సమాజ అభివృద్ధి, శాంతియుత సహజీవనం అనేవి శ్రీకృష్ణ తత్వంలోని నిక్షిప్తమైన సందేశాలన్నారు. ఈ పవిత్ర సందర్భంలో ప్రతి ఒక్కరికిశాంతి,ఆనందం,ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ శ్రీకాంత్ రెడ్డి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ నాయకుల స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా పిలుపు

**గుర్రంకొండ,మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుర్రంకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా జాతీయ జెండాను ఎగురవేసి వందనం గావించారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు డిస్ట్రిక్ట్ మైనారిటీ వైస్ చైర్మన్ సయ్యద్ హిదయతుల్లాహ్ హుస్సేన్,మాజీ మండల అధ్యక్షులు సమీరుద్దీన్,మండల మైనారిటీ నాయకులు ఖాజా,మొహమ్మద్ గౌస్,మొహమ్మద్ అలీ, సయ్యద్ అలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కోరారు. జాతీయ నాయకుల స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వవైభవం సాధించడానికి పార్టీలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టి ప్రజలను జాగృతం చేయాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర



సమరయోధుల స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించే విధంగా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోనే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. దేశానికి స్వేచ్ఛను అందించిన త్యాగధనులను స్మరించుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులలో ఉప్పొంగిన దేశభక్తి

త్రివర్ణ పతాకాలు చేతబూని పురవీధుల్లో భారీ ర్యాలీ – శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లి నందు గల బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తిని చాటుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినీల ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణల్లో,త్రివర్ణ పతాకాలు చేతబూని బళ్లారి డ్రమ్స్ నడుమ వందేమాతరం నినాదాలతో నీరుగట్టువారిపల్లె పురవీధుల్లో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సహదేవ రెడ్డి, రజినీలు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మే



ళనమన్నారు. అనేక కులాలు,మతాలు, సాంప్రదాయాలు దేశవిశిష్టతను చాటుతాయన్నారు. ఆంగ్లేయుల చెర నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. వారి త్యాగం వృధా కాకుండా ఉండాలంటే విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి దేశఅభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు దేశభక్తి,సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా దేశరక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు శ్రమిస్తున్న సైనికులను గౌరవించు కోవాలన్నారు. దేశ సమగ్రత,సార్వభౌమత్వాన్ని కాపాడుకుందామని వారు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు,జాతీయ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పీలేరు బస్టాండులో స్త్రీ శక్తి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం నాలుగున్నర గంటలకు స్త్రీ శక్తి బస్సులను శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అంతకు మునుపు బస్టాండ్ ఆవరణంలో జరిగిన బహిరంగ సభ సమావేశంలో డిపో మేనేజర్ నిర్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించారని ఐదు రకాల బస్సులలో ఈ సౌకర్యం ఉంటుందని పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ వంటి ఐదు రకాల ఆర్టీసీ బస్సులో ప్రయాణ ఉచితమని బస్సు ఎక్కిన వెంటనే గుర్తింపు కార్డు చూపించి జీరో ఫెయిర్ టికెట్ తీసుకోవాలని ఆమె తెలిపారు. పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సర పాలనలోనే సూపర్ సిక్స్లలో ఐదు హామీలను నెరవేర్చమని మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఇవ్వాల్సి ఉందని , నేడు ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం చేయుటకు ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమమని ఆయన తెలిపారు. మదనపల్లి ని జిల్లా కేంద్రంగా మార్పు చేయుటకు సన్నాహాలు మొదలయ్యాయని త్వరలో పీలేరు మున్సిపాలిటీ కానున్నది అని ఈ నియోజకవర్గంలో తల్లికి వందనం పథకం కింద 26 కోట్లు మంజూరయ్యాయని, రైతు భరోసా పథకం కింద 37 కోట్లు, 45వేల గ్యాస్ సిలిండర్లు , వివిధ రకాల పెన్షన్ల కింద 25 కోట్లు , ఉచిత బస్సు కింద 200 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని తెలిపారు. సంవత్సర పాలనలో





నియోజకవర్గంలో కార్యకర్తలు గానీ నాయకులు గానీ అక్రమాలకు పాల్పడలేదని గత పాలనలో ఆ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఫ్లాట్లు వేసి ఒక్కొక్క ఫ్లాటు 50వేలకు అమ్ముకున్నారని భూ దోపిడీ ఇసుక దోపిడీ చేశారనికిషోర్‌కుమార్‌రెడ్డితెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవోశివశంకర్,ఎమ్మార్వో శివకుమార్, నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి సురేంద్ర, సహకార శాఖ వైస్ చైర్మన్ ఎల్లల రెడ్డప్పరెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి,వైస్ చైర్మన్ అమానుల్లా, షేక్ షఫీ ఉల్లా, మల్లెల రెడ్డి భాష, లడ్డు జాఫర్, బుజ్జు, గోళ్ళ కిషోర్ నాయుడు, అత్తర్‌చాంద్‌బాషా, ఖాజా, ఖాదర్, నల్లారి రియాజ్, నౌలాక్, మహమ్మద్ ఫీర్, లడ్డు జాకీర్ , టిడిపి మహిళలు, మహిళ ప్రయాణికులుపాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ఎల్ఈడి లైట్ల ఆవిష్కరణ



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** : ఒంటిమిట్ట పంచాయతీ కార్యాలయంలో స్వతం త్ర దినోత్సవ సందర్భంగా ఒంటిమిట్ట సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో తిరువన్న పతాకాన్ని ఎగరవేసి, స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణాంధ్ర నినాదాలను చూపే ఎల్ఈడీ లైట్ బోర్డులను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రజలకు పారిశుద్ధ్య కార్యక్రమాలను వివరించడం కోసం నూతనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసుపులేటి భారతి, వార్డ్ మెంబర్లు అనంతయ్య, సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు జనసేన పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే కోడూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ ఆఫీస్‌లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర కార్యకర్తలు, అభిమానులు,ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



దేశభక్తి నినాదాలు, జాతీయ గీతం, పతాకా విష్కరణవేడుకఆప్రాంగణాన్ని దేశభక్తి ఉత్సాహంతో నింపాయి.ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు గొప్ప వరం, దాన్ని కాపాడటం మన బాధ్యత. రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు అవసరమైనరోడ్లు,నీరు, విద్య, వైద్య సదుపాయాలు అందించడమే నా లక్ష్యం. ఈ స్వాతంత్ర్య దినోత్సవం మనందరికీ కొత్త ఉత్సాహం, కొత్త సంకల్పం అందించాలి" అని అన్నారు.

# ప్రశంసా పత్రాన్ని అందుకున్న పీలేరు సీఐ యుగంధర్



**పీలేరు మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పీలేరు సీఐ యుగంధర్ శుక్రవారం రాయచోటిలో ఎస్పీ కార్యాలయ ఆవరణంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఆయన సిఐగా చేపట్టినప్పటి నుండి కె.వి పల్లి పీలేరు మండలాల పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించారు. రోడ్డు ప్రమాదాలకు అరికట్టారు, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనిజాగ్రత్తలుసూచించిప్రాణాలను కాపాడారు. పట్టణంలో అక్కడక్కడ తన సిబ్బందితో వాహనాలను లైసెన్సులను, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ లను తనిఖీ చేసి అధిక వేగంగా నడపరాదని సూచనలు ఇచ్చి, తన సిబ్బందితో కలిసివాహనాలను తనిఖీ చేస్తూ లైసెన్సులు లేని వాటిని తనిఖీ చేసి జరిమానా వేస్తూవేలాదిరూపాయలుప్రభుత్వానికిఆదాయంవచ్చేలాచేశారు.ఈ సందర్భంగాయుగంధర్‌మాట్లాడుతూఅవార్డు రావడం అంటే తనకు బాధ్యత పెరిగిందని ఎస్పి మంత్రి నాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని ఆయన తెలిపారు.

# ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ కు ఉత్తమ పురస్కారం

**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్** : ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ కు స్వాతంత్ర దినోత్సవసందర్భంగాఆయనచేసినసేవలకుఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడంచాలాసంతోషంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్‌మాట్లాడుతూఈపురస్కారంమాయొక్కబాధ్యతలు గుర్తు చేస్తూఉంటుందని మేము చేసిన సేవలను మరింత బాధ్యతను పెంచుతుందని తెలిపారు.



# ధాత్రి ఫౌండేషనుకు బెస్ట్ సోషల్ సర్వీస్ సర్టిఫికెట్

**– మంత్రి చేతుల మీదుగా అందుకున్న ఫౌండేషన్ ఇంచార్జ్ చక్రపాణి**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణం నందు శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మదనపల్లి పట్టణానికి చెందిన ధాత్రి ఫౌండేషనుకు బెస్ట్ సోషల్ సర్వీస్ సర్టిఫికెటును అందచేశారు.మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 650 మంది పేద విద్యార్థులకు సాయంత్రం సమయంలో ఉచిత ట్యూషన్‌సెంటర్స్‌అవ్వతాతలకు ఆనంద నిలయాన్ని ఏర్పాటు చేసి ఉచిత భోజనం ఏర్పాటు,మహిళలకు టైలరింగ్,పేద,నిరుపేద విద్యార్థులకు ప్రతి సంవత్సరము ఫీజులు కట్టడం వంటి కార్యక్రమాలు నిరంతరం చేస్తున్న సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ సర్టిఫికెట్ అందజేయడం ఆనందంగా ఉందని ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకు రాలు డాక్టర్ స్వాతి తెలి పారు.రాయచోటి నందు జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్,జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ సర్టిఫికెట్ ను ఫౌండేషన్ ఇంచార్జ్ చక్రపాణి అందకున్నాడు.ఈ ప్రశంసా పత్రం తమ బాధ్యతను పెంచిందని,సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఒకే వేదికపై నలుగురి పుట్టినరోజు వేడుకలు

**– శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు,ప్రముఖులు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలో ఒకే వేదికపై నలుగురి పుట్టినరోజు వేడుకలు జరిగాయి.తిరుపతి రోడ్డులోని దేవతా నగర్ నందు టిడిపి మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మార్పూరి సుధాకర్ నాయుడు,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,ది మదనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర,తెలుగు యువత నాయకుడు బాబాజాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఏపీ హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ 1,2వ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో,కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పూరి సుధాకర్ నాయుడు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బావాజాన్లు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా పత్రికా రంగంలో నక్కింటిరవీంద్రసేవలుఅమూల్యమైనవని,ది మదనపల్లి ప్రెస్ క్లబ్ ద్వారా పాత్రికేయుల సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ఆగష్టు 15న వీరి పుట్టినరోజులు కావడం మరో విశేషం అన్నారు.ఆ భగవంతుడి చల్లని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వీరు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత



పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాలశివరాంరాయల్,కంచర్ల మల్లికార్జున నాయుడు, డ్యాన్స్ రెడ్డెప్ప,అయూబ్ బాషా,పూసా మోహన్ రెడ్డి,నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడుమంగళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఒంటిమిట్ట జడ్పీటీసీ

▪ ఇరగంరెడ్డి మాజీ జడ్పీటీసీ ▪ ఏజంట్లు కూర్చుంటే మీ పరిస్థితి ఇంతే ▪ ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి
▪ ఏజంట్లు లేకపోతే నే మీరు ఇంత కాలం జడ్పీటీసీలుగా గెలిచారు ▪ బయటపెడితే అదే విధంగా జవాబు చెప్పాలి ఉంటుంది



**రాజంపేట,మేజర్ న్యూస్ :** నా పేరు ముద్దు క్రిష్ణారెడ్డి నేను ఒంటిమిట్ట జడ్పీటీసీ. జడ్పీ సుబ్బారెడ్డి అని చెప్పుకుంటున్న వ్యక్తి మాజీ జడ్పీటీసీ అని నూతన జడ్పీటీసీ ముద్దు కృష్ణా రెడ్డి వైసీపీ నాయకులకు చురకలు అంటించారు. శుక్రవారం రాజంపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్లలో ఈసారి ఏజెంట్లను కూడా కూర్చోబెట్టుకోలేరని , వాళ్ల కథ తెలుస్తామని బెదిరిస్తున్న మాజి జడ్పిటిసి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి చూస్తే ఇన్నాళ్లు గెలిచింది ఇలా బెదిరింపులకు దిగా అని ఆయన ప్రశ్నించారు. ఏజంట్లు కూర్చుంటే మీ పరిస్థితి ఎలా ఉంటుంది అనేది జడ్పీటీసీ ఎన్నికల్లో తెలిసిందని,ఓటు వేసిన ప్రజలను కూడా అవమానించేలా మాట్లాడుతున్నారని, అధికారులను తిడుతున్నారని,మరి గతంలో వైసీపీ గెలిచినపుడు ఇదే అధికారులు పని చేశారనే జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. ఒంటిమిట్ట ప్రజలు అభివృద్ధికి ఓటేశారని, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పాలన,పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సహకారం, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బీసీ జనార్ధన్ రెడ్డి మద్దతు తో ఇతర నాయకుల ప్రోత్సాహం తో ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించామని, ఓటమికి కూడా అనేక కారణాలు వెతుక్కుంటూ, బహిరంగంగానే మీడియా సమావేశంలో బెదిరింపులకు దిగుతున్నా రంటే, మరి ఇంతకాలం వీరు చేసిన రాజకీయం ఇదే అని ప్రజలుచర్చించుకుంటున్నారని, సమావేశం సాక్షిగా ఇకపైప్రతిబూత్ లోనూ ఏజెంట్లు కూర్చుం టారని, మరి ఏజెంట్లు కూర్చుం టే మీలాంటి అవినీతి పరులకు,దోపిడీదారులకుప్రజలుఓట్లు వేసే అవకాశం లేదు అని ఆయన తెలియజేశారు. మరోసారి చెబుతున్న ఒంటిమిట్ట జడ్పిటిసిగా ముద్దు కృష్ణారెడ్డి అనే నేను ఉన్నానని, మాజీలు డబ్బాలు పెట్టుకుంటే మండలానికి ఒరిగేదేమీ లేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,టిడిపి నాయకులు సి.వెంకట సుబ్బారెడ్డి ,శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఏ . వెంకట కృష్ణారెడ్డి, బి.శ్రీనివాసుల రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం

## శ్రీ శక్తి పథకం మహిళామ తల్లులకు వరం – దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండ్లో శుక్రవారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి శ్రీ శక్తి పథకం ప్రారంభోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీఆర్ మాట్లాడుతూ నాటి ఎన్నికల హామీ సూపర్ సిక్స్ లో భాగంగా మహిళా మతల్లులకు శ్రీ శక్తి పథకం ఉచిత బస్సు సర్వీస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వరంగా కొనియాడారు .నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల మన్ననలు పొందడం నిన్న జరిగిన పులివెందుల ఘన విజయమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్ సర్వీస్ తో పాటు వడ్డీ లేని రుణాలు, ప్రతి ప్రభుత్వ పథకం వారి చెంతకు చేర్చిన ఘనత దక్కినట్టు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో 78 బస్సు సర్వీసులు మహిళల ఉచిత సర్వీస్ వినియోగిస్తున్నట్లు మహిళల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. మహిళలు పెద్ద ఎత్తున చంద్రబాబు, జేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పథకం లో భాగంగా కేక్ కట్ చేసి ఉచిత బస్ సర్వీసును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. బస్సులో ఆయన మహిళలతో పాటు ప్రయాణించి జీరో టికెట్ మహిళలకు అందించాడు. మహిళలు ఉచిత బస్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మదనపల్లి ఒకటవ డిపో మేనేజర్ రమణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా, ఏపీఎం గంగాధర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పెద్దమండెం క్లస్టర్ ఇంచార్జ్ బండి యుగంధర్ రెడ్డి, సిద్ధమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ లు బేరి శ్రీనివాసులు, తరుగు శివారెడ్డి,ఆనంద నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, కాలా నారాయణ, ఉత్తమ రెడ్డి, పురుషోత్తం,నరసింహులు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, ఐకెపి రామలక్ష్మమ్మ, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు, బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మాదారపు రాజశేఖర్, పెద్ద ఎత్తున మహిళా సంఘాలు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం

## సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు – మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ

**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట మండలం జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీహృదయపూర్వకధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ "జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పత్తిపాటిపుల్లారావు, ఫరూక్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ దీపక్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. రాజంపేట నియోజకవర్గం అబ్జర్వర్ చిట్టిబాబు, ఎమ్మెల్యేలు పుల్లారావు, మురళి, రూపానందరెడ్డి, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ అనురాధ, రవి నాయుడు, జయప్రకాష్, హరిప్రసాద్, శ్రీనివాస రాజు, సాయి లోకేష్, అతికారి కృష్ణ, రమేష్ నాయుడు అలాగే రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు అందరూ ఇక్కడ పార్టీ క్యాడర్తో కలిసి పనిచేయడం మాకు ఎంతో సంతోషం కలిగించింది" అని పేర్కొన్నారు.వార్డువారీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు, మహిళా సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ ఐక్యంగా కృషి చేశారనినాయకులుతెలిపారు. ప్రచారంలో పాదయాత్రలు, మోటార్ బైక్ ర్యాలీలు, గ్రామసభలు, ఇంటింటిపర్యటనలుప్రజలలోఉత్సాహాన్ని నింపాయని వివరించారు. "ఈ ఎన్నికల ఫలితంతో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన పట్ల ప్రజల ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది. భవిష్యత్తులో కూడా ఈ నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తాం" అని వారు స్పష్టం చేశారు. "ప్రతి ఓటు వెనుక ఒక శ్రమ,ఒకనమ్మకం ఉంది. దానిని నిలబెట్టుకోవడం మాప్రధానకర్తవ్యంగా భావిస్తున్నాం" అని అన్నారు.

# తంబళ్లపల్లె విద్యుత్ శాఖకు అవార్డుల పంట




**తంబళ్లపల్లె మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల విద్యుత్ శాఖ ఉద్యోగుల పనితీరు పై స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డుల పంట పండింది. గురువారం తిరుపతి రీజియన్లోవిద్యుత్ బిల్లుల వసూళ్లలో 100%సాధనలోసీఎండి ఆనందరావు చేతులమీదుగాఏఈ సురేంద్ర అవార్డు అందుకోగా ఉత్తమ సబ్ ఇంజనీర్గా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నుండి శేషు బాబు, ఉత్తమ ఏఎల్ఎంగా శ్రీకాంత్, అమీన్, నాగేంద్ర, ఉత్తమ డ్యూటీ ఆపరేటర్గామధు డివిజన్ స్థాయిలో అవార్డులు అందు కున్నారు. తంబళ్లపల్లె చరిత్రలో విద్యుత్ శాఖ పనితీరుకు అవార్డులు రావడంపై లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, అప్పిరెడ్డి విద్యుత్ సిబ్బంది తోబాటు మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.

# మంత్రి,ఎస్పీ చేతుల మీదుగా ఎస్సై నరసింహుడుకి అవార్డు

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలం ఎస్సైగా పనిచేస్తున్ననరసింహుడు అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడురవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూమండలంలో నెలకొన్న వివిధ సమస్యలపైఎస్సైనరసింహుడు చూపిన సమయస్ఫూర్తిని కొనియాడారు సేవా భావంకలిగినఎస్సైను ములకల చెరువుమండలప్రజలు అభినందించారు.



# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

## – వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.కృష్ణారెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దామని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ఎందరోమహానుభావులుఅందరికీపాదాభివందనాలు తెలుపుతూ మాతృభూమి స్వతంత్రం కోసం తమ ధన,మాన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ వాకర్స్ ప్రాంగణంలో ఘనంగా జెండా వందనం నిర్వహించడం జరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని వృధా కాకుండా చూడాలని తెలిపారు.

# హౌసింగ్ ఏఈకి ప్రశంస పత్రం

**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలంలో హౌసింగ్ ఏఈ పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు శుక్రవారం జరిగిన స్వాతంత్ర వేడుకలు సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఈయన మండలంలో ప్రజలకు చేసిన తన విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహిస్తూ తన సేవలను ప్రజలకు అందించినందుకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు అధికారులు తెలిపారు.



# కురవంక గ్రామపంచాయతీ సెక్రటరీకి ఉత్తమ ప్రశంసా పత్రం

-మంత్రి,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న మణికుమార్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,కురవంక గ్రామ పంచాయతీ సెక్రటరీ మణికుమార్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా,క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా శుక్రవారం మణికుమార్ ఉత్తమ ప్రశంసపత్రాన్నిఅందుకున్నారు.కురవంక గ్రామ పంచాయతీకి సంబంధించి సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో సకాలంలో పన్నులు వసూలు చేయడం,తాగునీటి సరఫరా,పారిశుద్ధ్యం,వీధిలైట్ల ఏర్పాటు,అర్హులకు పింఛన్ల పంపిణీ,ప్రభుత్వ పథకాల అమలు వంటి విషయాల్లో మణికుమార్ చక్కగా పనిచేశారు.ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సెక్రెటరీగా ఎంపిక చేస్తూ ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర మంత్రి,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకొని అవకాశాన్ని పొందారు.తనకు ఉత్తమ ప్రశంసా పత్రం రావడం సంతోషాన్నిచ్చిందని ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రశంసా పత్రం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజా సేవకు పునరంకితం అవుతానని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీ విద్యారణ్య గురుకులం [స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్]లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కలకడ, మేజర్‌న్యూస్ :** కె.బాట వారిపల్లి, కలకడలో ఉన్న శ్రీ విద్యారన్య గురుకులంస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ ఇన్చార్జి ఎంపిడిఓ జగదీశ్వర్ , డిప్యూటీ ఎంపిడిఓ ప్రతాపరెడ్డి , ఎంఇఓ మునేంద్రానాయక్ ,పతాకావిష్కరణ చేసి, జండా వందనం స్వీకరించారు. తర్వాత పిల్లలదేశభక్తినృత్యాలు,కోలాటం నృత్యాలు తిలకించి,పిల్లలకి మెడల్స్, సర్టిఫికెట్లు, స్వీట్లు అందచేశారు. దేశభక్తి గురించిపిల్లలకువివరించారు.ఈ కార్యక్రమంలోజూనియర్అసిస్టెంట్ మహబూబ్ భాషా ,పాఠశాల కరస్పాం డెంట్ వీరమ నాయుడు , డైరక్టర్లు పుల్లారెడ్డి, శివారెడ్డి,ఉపాధ్యాయినిఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కస్తూరి మాచినేని విశ్వేశ్వర నాయుడు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలంలోని బయనపల్లి ప్రముఖ వ్యాపారవేత్త కూకట్ల లక్ష్మీనారాయణ కుమార్తె వివాహము శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి లో తిరుమలలోని శ్రీకృష్ణ జయేంద్ర వడియార్ కళ్యాణ మండపం నందు హాజరై దేవిక భార్గవ్ నూతనవధూవరులనుఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నేతలు మరియు బంధుమిత్రులు పాల్గొనడం జరిగినది.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...





**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ములకలచెరువు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ప్రదీప్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇఓపిఆర్డి మోహన్ ప్రతాప్ , ఎంఈఓ కార్యాలయం వద్ద వెంకటరమణ, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ వెంకటేశులు, ఎస్ఐ నరసింహుడు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణారెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యాధికారి రేష్మ, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద మూడు రంగుల జెండాను ఎగురువేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. బురకాయలు కోటకు వద్ద గల కస్తూరిబా బాలికలగురుకులపాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగ్గా తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి పాల్గొని జండాను ఎగరవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులు జయ చంద్రారెడ్డిని శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల వద్ద పిల్లలు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రిన్సిపల్ సుభాషినికి దాసరిపల్లి తెలియజేశారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలవిద్యార్థులు మూడు రోడ్ల కూడలి వరకు భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనీయుల వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు, మార్కెట్ యార్డ్ వద్ద దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ సెక్రటరీ నవీన్ కుమార్, టమోటా యజమానులు గోవింద నాయుడు, బాబు నాయుడు జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్లు కృష్ణ కుమార్ రెడ్డి, శంకర్ నాయకులు త్యాగరాజు, ఎర్రగుడి సురేష్,కె వి రమణ, మస్తాన్ రెడ్డి, చంద్ర, శివారెడ్డి,ఫజ్జులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది బాలాజీ, రాజు, సునీల్ పాఠశాల సిబ్బంది బి మాధవి లత, వి సుజాత, ఎం హర్షిత, పి సాదిజ, ఎస్ సుమీయ, ఎస్ అరుణ కుమారి, టి గీతాంజలి, కే వనజ, బి బ్రాహ్మణి, బి హరిణి, ఈ అంజనమ్మ, టి గిరిజా, పవనకుమారిపాల్గొన్నారు.

## ప్రజలంతా ఐకమత్యంతో భరతమాత సేవకు పునరంకితం కావాలి

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.పలు ప్రభుత్వ,ప్రయివేటు కార్యాల యాల్లో జాతీయ జెండాలను ఎమ్మెల్యే ఆవిష్కరించి నియోజక వర్గం ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ప్రజలంతా ఐకమత్యంతో భరత మాత సేవకు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా మదనపల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం,ఉర్దూ మున్సిపల్ స్కూల్, నక్కల దిన్నె ఈద్గా,టిప్పు సుల్తాన్ మైదానం,వివేకానంద మునిసిపల్ హైస్కూల్,జిల్లాసర్వ జన బోధన ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ బీటీ డిగ్రీ కళాశాలల నందు ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశానికి స్వాతంత్రం కోసం అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని భరతమాత సేవకు అంకితం కావాలన్నారు.స్వాతంత్రోద్యమంలో ఎందరో తమ ప్రాణాలను అర్పించి,దేశానికి స్వేచ్ఛ వాయువులను ప్రసాదించారని,దీంతో నేడు ప్రజలంతా స్వేచ్ఛగా జీవించ గలుగు తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ అభివృద్ధి ఫలాల అందించడం కోసం,సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ప్రభుత్వ అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు - పంచాయతీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేద్దామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు.గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవంక సచివాలయం,ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకలకు తన కుమారుడు పసుపులేటి శశి కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఇందులో భాగంగా తిరువన్న పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు ఎంతోమంది మహనీయులు పోరాటం చేశారని,ఆ పోరాటంలో తమ అశువులు బాశారన్నారు.స్వాతంత్ర సమరయోధుల పోరాటం వృధా కాకూడదని,సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగి భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అన్ని కులాలు మతాలవారు ఐకమత్యంతో ముందుకు సాగాలని,తద్వారాదేశాన్నిప్రపంచంలో అగ్రగామిగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం పంచాయతీ కార్మికులు,పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ నాగరాజు,వార్డు మెంబర్ ఐటియుసి కృష్ణమూర్తి,బివైఎస్ పునీత్ మరియు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇండిపెండెంట్స్ డే




**కురబలకోట,మేజర్ మేజర్ న్యూస్ :** మండలం అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విశ్వం గ్రూప్ ఆఫ్ కాలేజెస్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులందరికీ పూజలు చేసి ఇంజనీరింగ్ క్యాంపస్ నందు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం నందు డీన్,ఎఫ్ డిపి డాక్టర్ డి.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మన దేశం డెవలప్ అవ్వాలంటే టెక్నాలజికల్ గా మనం డెవలప్అవ్వాలని అందుకు అనుగుణంగా రాబోయే తరుణం కొరకు క్వాంటం టెక్నాలజీని అందరూ నేర్చుకోవాలని కోరారు.అదేవిధంగా డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేస్తూ వారు సాధించిన విజయాలను ధైర్యసహసాలను కొనియాడారు.అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఎస్ గౌస్ బాషా మాట్లాడుతూ దేశభద్రత సమగ్రతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని తెలియజేశారు.ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి మాట్లాడుతూ రాబోయే తరానికి కాబోయే ఇంజనీర్ మీరని భారతదేశ అభివృద్ధి మీ అందరి మీద ఆధారపడి ఉందని,మీరందరూ బాగా చదువుకొని మంచి ప్రయోజకులై భారతదేశానికి సేవ చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డి.రమ ణారెడ్డి,వైస్ ప్రిన్సిపల్ టీఎస్ గౌస్ బాషా,వివిధ విభాగాల డీన్స్, విభాగల అధిపతులు, ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి ప్రత్యూష పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట పంచాయతీ లక్ష్మీగారిపల్లె గ్రామనివాసి కరెంట్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ పత్తి పెంచలయ్య సతీమణి పత్తి ప్రత్యూష గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందగా శుక్రవారం పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంస్కరణలపై వ్యాసరచన పోటీలు

**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్** : పట్టణంలోని స్థానిక జెడ్.పి.ఉన్నత పాఠశాలలో బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో సాంఘిక సంస్కరణలు – భారతదేశం" అంశంపై వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలను ఇంటర్మీడియట్, హైస్కూల్ విభాగాల వారీగా నిర్వహించి ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి,ఉపాధ్యాయ బృందం,బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ప్రధాన కార్యదర్శి ముని వెంకటప్ప,సభ్యులు బీసీ రెడ్డి,రామలింగప్ప, సహదేవ,నిమ్మనపల్లి సహదేవ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## మేము సైతం కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పీలేరు మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగాశుక్రవారం ఉదయం 09:30 గంటలకు పీలే రు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ కార్యాలయం నందు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండర్ షైక్ షాహింషా, వైస్ ప్రెసిడెంట్ హసన్ భాష, ట్రెజర్ షాజహాన్, సెక్రటరీ మోదిన్ భాష బుజ్జు, జాయింట్ సెక్రటరీ కలకడ బాబు, వాలంటరీ ఇంచార్జ్ సుహెల్, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్, ప్రోగ్రాం ఇంచార్జ్ ఆదిల్, తదితరు లు పాల్గొన్నారు

## బిసిహెచ్‌పిఎస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

– బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పిలుపు – నూతనంగా పలువురికి బాధ్యతలు అప్పగింత



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బిసి హక్కుల పోరాట సమితిని ప్రజలకు మరింత చేరువ చేస్తూ బలోపేతం చేయడం కోసం పలువురికి బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని బీసీ హాక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడం రాజశేఖర్ ప్రకటించారు. శుక్రవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మదనపల్లి యువజన విభాగం హెల్పింగ్ కార్యదర్శులుగా గౌతమ్ స్వామి,పి.మౌలాలి, మహబూబ్ రిజ్వాన్,మదనపల్లి డివిజన్ హెల్పింగ్ కార్యదర్శిగా హరీష్ యాదవ్, సాంబశివ యాదవ్,మదనపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులుగా శేషాద్రి నాయుడు, వెంకటరమణ, మదనపల్లి యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రశాంత్, మదనపల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంటుగా బాలాజీ యాదవ్,రాయలసీమ గౌరవ అధ్యక్షులుగా రామప్ప,మదనపల్లి డివిజన్ సహాయ కార్యదర్శిగా రామాంజనేయులకు నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షులు జయన్న పుట్టినరోజు వేడుకను బిసిహెచ్పిఎస్ కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,బీసీ హక్కుల పోరాట సమితిని మరింత బలోపేతం చేయడం కోసం పలువురికి బాధ్యతలు అప్పగించామని తెలిపారు.రానున్న రోజుల్లో బిసిల ఐకమత్యం,అభివృద్ధి కోసం సమైక్య పోరాటాలు సాగిస్తామని ప్రకటించారు.నేడు దేశంలో బిసిల జనాభా 69 నుండి 71శాతం వున్నారని గుర్తు చేశారు.అయితే పార్టీలలో నాయకులు బలంగా వున్నారని,పార్టీలో క్రియా శీలకంగా సేవలు అందిస్తున్న బిసి నాయకులు,కార్యకర్తలు మాత్రమే ప్రత్యర్థులతో పోట్లాడుతూ ప్రాణాలను కోల్పోవడమే కాకుండా చాలా రకాల సమస్యల భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీకి బలం బీసీలు మాత్రమేన న్నారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటర్లుగా వాడుకొని వారి అభివృద్ధిని విస్మరిస్తున్నాయని ఈ పరిస్థితుల నుంచి బీసీలు చైతన్యవంతులై ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.అంతేకా కుండా రానున్న రోజుల్లో బీసీల మధ్య సహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పి ఐక్యతను పెంపొందించే విధంగా ప్రత్యేక కార్యా చరణతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.అయితే బీసీలు రాజకీయ పార్టీల కోసం జీవితాలను పణంగా పెట్టి మీ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని హితవు పలికారు.రానున్న రోజుల్లో జనాభా దామాషా ప్రకారం రాజకీయ పదవులను రాబట్టు కోవడానికి పోరాటం చేసి ఫలితాలు సాధించాలని సూచిం చారు. ఐక్య వేదిక మోడెం నాగరాజు మాట్లాడుతూ బిసిల హక్కులు కోసం,బిసిల సమస్యల పరిష్కారం కోసం ముందుకొచ్చి బాధ్యతలు తీసుకున్న యువత,బీసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం అవసర మైనప్పుడు వారికి అండగా నిలబడి పోరాటంచేయాలనిసూచించారు.పలువురు బాధ్యతలు తీసుకున్న సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతోఅవకాశం ఇచ్చి బాధ్యతలు అప్పగించిన బీ.సీ.హెచ్.పి.ఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖరకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసిహెచ్పిఎస్ నాయకులు కరామత్ బాషా,రామాంజనేయులు,మోడెం నాగరాజు,బి ఏ.రాజు స్వామి, జయన్న, సిద్దయ్య,మోహన, సత్యనారాయణ, వెంకటేశ్, వెంకటేశ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా మండల పరిషత్ అధ్యక్షులు లక్ష్మీ నరసమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో జడ్పీటీసీ,మండల ఉపాధ్యక్షుడు ఖాదరవల్లి,ఎంపీటీసీ రామ సుబ్బారెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారికృష్ణవేణి,మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్,గంజి మోహన్,ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీఓ కృష్ణవేణి విద్యార్థినిలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలలో నడవాలని,దేశభక్తిని పెంపొందించుకొని,క్రమశిక్షతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థులకు వివరించారు.



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారంఉదయం తొమ్మిది గంటలకు పి.టి.ఎం రోడ్డు నందు జాతీయ జెండా ఆవిష్కరణ కు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం భాష గారు హాజరయ్యారు వారు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూరాజుల కాలం తర్వాత బ్రిటిష్ వాళ్ళ పెత్తనం ఎక్కువ అయిపోయి భారతీయులను బానిసలుగా చేసుకోవాలని ఆలోచనలో ఉన్నప్పుడు తెల్ల దొరలను మన భారతీయులు ఎదిరించి పోరాడి ఎందరో మహానుభావులు ప్రాణ చాగాలు చేశాకే మనకు బానిస బతుకులు పోయి స్వాతంత్రం వచ్చింది అని అన్నారు.జాతీయ జెండా వందనం కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్అధ్యక్షుడు కే.బాలకృష్ణ ట్రెజరర్ ఎస్. గోపూర్ . కార్పెంటర్ యూనియన్ నాయకులు బి .కుమార్ . ప్రసాద్ షౌకత్ కుమార్రెడ్డి నాసిర్ షబ్బీర్ నాగిరెడ్డి మస్తాన్ సైసావలి మోదిన్ రియాజ్ రామన్న శ్రీనివాసులు వలిబేగ్ రాజేష్ రామాంజి షామీర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం ఘనంగాభారతీయులందరికీస్వాతంత్రదినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎందరో మహనీయుల పోరాట ఫలితమే భారతావనికి స్వాతంత్ర్యం

– కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ జాతీయ జెండా ఎగురవేసి వందనం గావించారు.అలాగే నియోజకవర్గం ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణాలను దేశ స్వాతంత్యం కోసం తృణప్రాయంగా త్యాగం చేశారని గుర్తు చేశారు.దేశంలో ఇప్పటికి పేదలకు నిజమైన స్వాతంత్రం రాలేదన్నారు.కాగా నేడు బిజెపి ఓట్లు దొంగతనంతో గద్దెనెక్కే విధానాన్ని అవలంభిస్తోందని ఆరోపించారు.అలాగే రాష్ట్రంలోని కూటమి పార్టీలు అదే పంథాలో ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు.భారత ప్రజలకు నిజమైన స్వాతంత్రం కావాలంటే ఏ పార్టీకి అర్హత ఉందో ప్రజలే నిర్ణయం తీసుకోవాలని కోరారు.అనంతరం బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ ఐకమత్యం,త్యాగానికి ప్రతీకగా స్వాతంత్ర వేడుకలు జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీ లు ప్రజాహితాన్ని కోరుకొనే విధంగా ఉండాలే గాని,ఇబ్బంది పెట్టడం తగదన్నారు.డాక్టర్ అప్సర్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తొలుత భారత దేశం,తర్వాతే మనము అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ స్వాతంత్రాన్ని కాపాడుకోవడంతో పాటు జాతీయ భావాన్ని,దేశభక్తిని పెంపొందించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు తొట్లి వెంకటరమణ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్,జిల్లా మైనారిటీ కార్యదర్శి ముబారక్ ఖాన్,బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ యాదవ్,అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సహదేవ,ఆప్ అధ్యక్షుడు రహీం, సిపిఐ క్రిష్ణప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనా కుమారి,నాసిర్ అహమ్మద్, శరత్ కుమార్ రెడ్డి,రవీంద్ర సోమశేఖర్,మహబూబ్ పీర్,ఈశ్వరమ్మ, భక్షు,ఖాసిం,దారా పారేసి,మహమ్మద్ అలీ,నాగరాజు,పాలేటి,చాంద్ బాషా,మస్తాన్,షరీఫ్,గులామ్ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సైనిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సిఎస్ పరదేశి జెండా ఎగురు వేసి విద్యార్థులచే సైనిక వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిస్వార్థ నాయకులు త్యాగఫలమే ఈరోజు స్వతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నామని, వారిని ఆదర్శంగా తీసుకొని నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు దేశభక్తి, దేశ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని, అప్పుడే భారతీయుల విలువ ప్రపంచానికి తెలుస్తుందని అన్నారు. బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ కలికిరి జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు, కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరికుమార్, కలికిరి పోలీస్‌స్టేషన్లోసీఐఅనిల్ కుమార్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి,అక్షర,తపస్య, సిద్ధార్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఆధ్వర్యంలో జెండా ఎగురువేసి ఘనంగాస్వాతంత్రదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అన్ని పాఠశాలలలోనివిద్యార్థిని,విద్యార్థులుకలికిరిపురవీధుల్లోర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెమండలంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనసూయ, పోలీస్‌స్టేషన్లోఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ త్యాగరాజు, ఐకెపిలో సిసి రమణ, ఐటిఐ లో ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, హైస్కూల్లో స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ తేజస్విలు జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల త్యాగ నిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో థామస్ రాజా, ఏపీవో అంజనప్ప, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, పురుషోత్తం, నరసింహులు, వీరాంజనేయులు, ఐకెపి రామలక్ష్మమ్మ, కార్యదర్శి శ్రీనివాస రావు, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పద్మావతిలు పాల్గొన్నారు.

## ఎన్నారై విద్యార్థులకు స్కాలర్షిప్‌లు వితరణ



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పి పద్మ, నాగభూషణరావు ల దంపతులు అమెరికాలో స్థిరపడ్డారు. వారు ప్రతి ఏటా ఆగస్టు 15, జనవరి 26 న తమ తల్లిదండ్రులు పి చంగల్ రావు, ఆది లక్ష్మమ్మ పేరున తంబళ్లపల్లె హై స్కూల్ లోని నిధి పేద ప్రతిభ గల 30 మంది విద్యార్థులకు రూ 2వేలు చొప్పునరూ 60వేలు స్కాలర్షిప్లు పంపిణీ చేపట్టినట్లు వారి ప్రతినిధి రామిగానిపల్లి శంకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హైస్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఐదు మంది విద్యార్థుల చొప్పున స్కాలర్షిప్లు విద్యార్థులకు శంకర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, హెచ్ఎం శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ మ్యూజికల్ శివకుమార్, పంపిణీ చేశారు. ఏ దేశమేగినా తమ తల్లిదండ్రుల పేరుతో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేస్తున్న నాగభూషణరావు దంపతులు ఆదర్శప్రాయులని సభికులు ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, లక్ష్మన్న, రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం

**అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం కృషి - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది అని రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలలవిద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రాం ప్రసాద్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మంత్రి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనలో ముందంజలో ఉన్నామన్నారు. అభివృద్ధిలో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం అంకిత భావంతో కృషి చేద్దామని తెలిపారు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను



ఘనంగా జరుపుకుంటున్నమంటే మహాత్మా గాంధీ , జవహర్లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలాం, ఆజాద్, డాక్టర్ బాబా జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ లత పాటు ఎందరో అమరవీరులు చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ జిల్లాకు చెందిన ఈ ప్రాంత వాసులు యర్రపు రెడ్డి ఆదినారాయణ రెడ్డి, బి. గంగ్రయుడు, టి. చంద్రశేఖర్ రెడ్డి సేవలు మరువలేమన్నారు. మనమందరం స్వీకరించి అదే బాటలో నడిచి రాష్ట్ర ప్రగతికి మన వంతు బాధ్యతగా కృషి చేద్దామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎన్నికలు మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళల సంక్షేమానికి మొదట ప్రాధాన్యం ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేల అమలు చేస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగిందన్నారు. పేదరిక నిర్మూలమే భాగంగా దిమా స్ఫూర్తితో ప్రభుత్వ ప్రైవేటు ప్రజలలో భాగస్వామ్యంతో పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింద న్నారు. ప్రతి బిడ్డకు చదువు నిమిత్తం రూ. 15 వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని తల్లికి వందనం పథకం ద్వారా అందజేస్తున్నామన్నారు. ఎన్డీఏ ప్రభు త్వం అధికారం చేపట్టిన 18 రోజులకే పింఛన్ ను రూ. 4 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నె న్స్ పేరుతో సుమారు 300 పైగా పవర్ సేవలు వాట్సాప్ ద్వారా అందు బాటులోకి తీసుకొచ్చా మన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదంతో యోగేంద్ర కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌గా కృషి చేశామన్నారు. చదువుతో పాటు యువత క్రీడల పై కూడా దృష్టి పెట్టి రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహించింది అన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...ఇదే మన భారతం అనే గీతానికి కేజీబీవీ సంబేపల్లి స్కూల్



45 మంది విద్యార్థినిలచే నృత్య ప్రదర్శన నమో నమో భారతం అనే గీతానికి బీసీ వెల్ఫేర్ హాస్టల్ రాజంపేట 28 మంది విద్యార్థినిల నృత్య ప్రదర్శన, దేశభక్తి థీమ్ ఆధారిత పాట కలికిరి సైనిక్ స్కూల్ 37 విద్యార్థుల ప్రదర్శన,రామసముద్రం మండలం మట్లవారిపల్లి ఉన్నత పాఠశాల 34 మంది విద్యార్థులు కోలాటం,ఏపీ టిడబ్ల్యూఆర్ఎస్ రాయచోటి 40 మందితో దేశభక్తి గీతం గ్రూప్ డాన్స్ ప్రదర్శన. ఇలా దేశభక్తిని ప్రదర్శిస్తూ చేసిన బృందాల నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి. సూక్ష్మ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు 100 శాతం రాయితీతో, మిగిలిన వర్గాలకు 90 శాతం రాయితీతో 70 లక్షల విలువైన డ్రిప్ ఇరిగేషన్ ఆస్తుల పంపిణీ చేశారు. ప్రభుత్వ శాఖలు తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను శకటాల ద్వారా ప్రదర్శించి సంబంధిత వివరాలను ప్రజలకు తెలియజేశారు. రాయచోటి మున్సిపాలిటీ శకటానికి మొదటి బహుమతి,రాష్ట్ర రోడ్డు రవాణా శకటానికి ద్వితీయ బహుమతి, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షశకటానికి తృతీయ బహుమతి,జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ( ప్రత్యేక బహుమతి) లుగా బహుమతులను గెలుచు కున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జిల్లా అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి విప్లవం ప్రారంభం

**- రాష్ట్ర వాల్మీకి సంఘ నాయకుడు కనుమకుంట సుకుమార్ బాబు**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మరోసారి వాల్మీకుల విప్లవం మొదలవుతుందని చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు,రాష్ట్ర వాల్మీకిసంఘనాయకుడు కనుమకుంట సుకుమార్ బాబు అన్నారు. శుక్రవారం ఉదయం ఉమ్మడి చిత్తూరు జిల్లాల వాల్మీకి సంఘాల ప్రతినిధుల సమావేశం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ బోయ,వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదన్నారు. అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకులను తక్షణమే ఎస్టీలుగా ప్రకటించాలని వాల్మీకి కులస్తులకు పునర్జీవనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకి కులస్తులు కనిపించాలంటే ఏపీలో మళ్లీ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని సూచించారు. ఇందుకోసం తాము దశాబ్దాలు తరబడి పోరాటం చేస్తున్నా,ప్రభుత్వాలు విస్మరించాయని, ఇదే నిర్లక్ష్యం కొనసాగితే వాల్మీకి విప్లవం తప్పదని హెచ్చరించారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కార్యాచరణకు సిద్ధపడతా మన్నారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణపై జిల్లాస్థాయి ప్రతినిధుల సమావేశంలో కుప్పం సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి, బోయ కులస్తులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా చేరుస్తామని మాట తప్పిన గత ప్రభుత్వం మట్టిలో కలిసి పోయిందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి కలిగిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల నుంచి తీరుకున్న తర్వాతనే,ఇప్పుడు తాము తమ డిమాండ్ నెరవేర్చాలని,ఎన్నికలలోతమఇచ్చిన హామీ వెంటనే అమల్లోకి తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోనిపక్షంలోవాల్మీకివిప్లవం తప్పదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వాల్మీకి సంఘ నాయకులుకుప్పం సురేష్,రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ బాబు,అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్.భాస్కర్, డాక్టర్‌సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి.కోట ,జయచంద్ర,రెంటకుంట్లనరసింహులు, బొమ్మనపల్లిమునిస్వామి,కొలిమిశ్రీనివాసులు ,టైలర్‌శ్రీనివాసులు,పెద్ద పంజాణి గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న,కే.రెడ్డప్ప,సోమల శంకరప్ప పాల్గొన్నారు.

# ముక్కా రూపానంద రెడ్డి ,అరవ శ్రీధర్ నేతృత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** కూటమి హామీ అమలు – రైల్వే కోడూరులో ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో ఫ్రీ బస్సు సేవలు ప్రారంభం చంద్రబాబు సంకల్పం సాకారం – రైల్వే కోడూరులో ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ నేతృత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభం ఆంధ్ర ఆడపడుచులకు చంద్రన్న బంగారు కానుక.. సూపర్ సిక్స్ పథకం.. ఉచిత బస్సు హామీ ప్రారంభం.ముక్కా రూపానంద రెడ్డి మరియు అరవ శ్రీధర్ గారి చేతుల మీద ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం.. జై కుటమి నినాదాలతో మారుమోగిన రైల్వే కోడూరు రైల్వే కోడూరు లో ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ నేతృత్వంలో మహిళలకు ఫ్రీ బస్సు సేవల శుభారంభం.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలలో భాగంగా అమలు చేస్తున్న తెలుగింటి ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం" ఆగస్టు 15 న 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరులో ప్రారంభంలి . ఈ పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించి, వారి స్వేచ్ఛాయుత రవాణా హక్కును బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం.ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ %డ% కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. ముక్కా రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తమ చేతులతో స్వయంగా మొదటి టికెట్ అందించి బస్ లో రైల్వే కోడూరు ఆడపడుచులతో కలిసి ప్రయాణం చేశారు.ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ "ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మహిళలు లాభపడతారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రథమ కర్తవ్యంగా తీసుకొని, ఎన్నికల హామీలను వేగంగా అమలు చేస్తోందని ముక్కా రూపానంద రెడ్డి గారు అన్నారు. కుటమి ఎప్పుడు ఆంధ్రా ఆడపడుచుల అభ్యుదయం కోసం కృషి చేస్తోందని




ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సెక్స్ హామీలు అని నెరవేర్చేదిసదాకూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని.. ఆంధ్ర రాష్ట్ర ప్రగతి కూటమితోటే సాధ్యమని.. ఈరోజుఉచిత బస్సు ప్రయాణ వసతి అందుకున్న ఆడవారి ముఖంలో ఆనందం కనిపిస్తోందని ఇదే తమ ప్రభుత్వానికి నిజమైన గెలుపని" పేర్కొన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూలి "కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి, అభివృద్ధి సాధిస్తుందని.. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని అన్నివేళలా నిలబెట్టే దానికి ప్రయత్నిస్తామని. రైల్వే కోడూరు ప్రగతి తమ ప్రథమ లక్షమని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు, ప్రజలు, మహిళలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.






# ఘనంగా మార్పూరి సుధాకర్ నాయుడు జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు,పట్టణ ప్రముఖులు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఉదయం మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీలో ఉన్న తన నివాస గృహంలో తన బంధువులు, కుటుం బీకుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు అందు కున్నారు.ఆ తర్వాత బెంగళూరు రోడ్డులోని ఇండియన్ యూనియన్ క్లబ్ లో తెలుగుదేశం పార్టీనాయకులు,క్లబ్ సభ్యులు,పలువురు ప్రముఖుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి,సన్మానాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలు వురు మార్పూరి సుధాకర్ నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.తిరిగి తన స్వగృహంలో టిడిపి యువ నాయకులు మహబూబ్ ఖాన్,బండి అమర,విజయ్,పసుపులేటి వరప్రసాద్ మదనపల్లిలో పనిచేస్తున్న సీనియర్పాత్రికేయులుజీవి శివారెడ్డి,వివి రాజు,ఆంధ్రప్రభ శివ,రామశేషులు ఘనంగా సన్మానించారు.అనంతరం తిరుపతి రోడ్డులో ఉన్న రాజంపేట పార్లమెంటు టిడిపి కార్యాలయంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం,ఆర్టీసీ 1,2 డిపో గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి సమక్షంలో ఘనంగా సన్మానాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి మరియు నాయకుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న మార్పూరి సుధాకర్ నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులోఉన్నతపదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఎంతో అభిమానంతో తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలిపినట్లు మార్పూరి సుధాకర్ నాయుడు వెల్లడించారు.



# డాక్టర్ వేంపల్లి అష్రఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

– కురబలకోట అమీన బి సర్కిల్లో జాతీయ జెండా ఆవిష్కరణ – ప్రయాణికులకు జాతీయ జెండాలు,స్వీట్స్ పంపిణీ



**కురబలకోట,మేజర్న్యూస్ :** దేశ స్వాతంత్ర్యం కోసంప్రాణాలర్పించినత్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని అఖిలభారత గో సంరక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేంపల్లి అష్రఫ్ తెలిపారు.79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వినూత్నంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేంపల్లి అష్రఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కురబలకోట బైపాస్,నేషనల్ హైవేలోని అమీన బీ సర్కిల్ నందు జాతీయ జండా ఆవిష్కరణ చేసి వైభవంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను వేంపల్లి అష్రఫ్ తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేంపల్లి అష్రఫ్ నేషనల్ హైవేపై వినూత్నమైన రీతిలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు.అమీన బీ సర్కిల్లో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు.అనంతరం హైవేపై వెళుతున్న బస్సులు, వాహనాలను నిలిపి వారికి జాతీయ జెండాను అందించి జాతీయ స్ఫూర్తి నింపిపారు.కేకును పంచి పెట్టి మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ అష్రఫ్ చేపట్టిన ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రయాణీకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలకు, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు.ఈ సందర్భంగా అష్రఫ్,స్థానిక మిట్స్ కళాశాల విద్యార్థులు,కార్యకర్తలతో కలసి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన ఎందరో మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి విధి అన్నారు.ప్రతి ఒక్కరిలోనూ జాతీయ భావంపెరిగేవిధంగానడుచుకోవాలని సూచించారు. దేశం పట్ల గౌరవం,స్వాతంత్రం కోసం అమరులైన ఎందరో మహానుభావులు తలుచుకోవడం మన బాధ్యత అన్నారు.స్వాతంత్ర్య కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు గురించి భావితరాలకు తెలియజేయడం,వారిని ఆదర్శంగా తీసుకొనిదేశంకోసంపాటు పడాలని తెలియజేశారు.

# స్త్రీ శక్తి పథకం మహిళలకు కూటమి ప్రభుత్వ వరం

సూపర్ 6 పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనఆధ్వర్యంలోరాజంపేటపాత బస్టాండ్ లో ఐదు రకాల బస్సు సర్వీసులను ఉచితంగా మహిళల కోసం నడిపేందుకు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యంగా మహిళలు రాష్ట్ర ప్రగతికి పట్టుకొమ్మలని భావించారని సూపర్ సిక్స్ లలోని ప్రతి పథకాన్ని ప్రభుత్వం లోకి వచ్చిన సంవత్సరం లోపల అమల్లోకి తీసుకువచ్చారని అన్ని పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెలకొల్పాలని ఆశించారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులు గౌతమి ప్రభుత్వానికి అందుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం-2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోన్న కూటమి ప్రభుత్వం మరో సూపర్ సిక్స్ పథకాన్ని ఈరోజు నుంచి అమలు చేస్తోంది. స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఏడాదికి రూ. 1,942 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.ఈ కార్యక్రమానికి సిద్ధవటం మండలం లోని టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు,వంతాటిపల్లి మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, భాకారపేట సర్పంచి ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి మాధవరం యూత్ హరిప్రసాద్నియోజకవర్గంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న విద్యాశాఖ అధికారి రవి నాయక్



**సుండుపల్లి మేజర్ న్యూస్:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన చేతులు మీడియా గడచిన కాలంలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న వారిలో సుండుపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 రవి నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రవి నాయక్ మాట్లాడుతూ ఉద్యోగంలో తమ నిబద్ధతను గుర్తించి తమకు ప్రశంసా పత్రాన్ని అందజేసిన సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉత్తమ సేవలు అందించడం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.


## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**సుండుపల్లె మేజర్ న్యూస్:** ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ బ్రిటీష్ బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేసిన ఎంతోమంది మహానుభావుల త్యాగానికి ప్రతీక గా సుండుపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నందు, కళాశాల నందు, ప్రభుత్వ కార్యాలయంలో, ప్రైవేటు పాఠశాలలను నందు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు వక్తలు,ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు తెలియజేస్తూ ప్రాణ త్యాగం చేసిన మహానుభావులు త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి, ఐక్యత కి, శాంతి కోసం కృషి చేయాలని మనమందరం ఏకత్వ భావంతో ముందుకు సాగితేనే నిజమైన స్వాతంత్రం సాధించినట్లు అవుతుందని దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాదని మనసులోనూ నిజాయితీగా కనబడాలని తెలియజేశారు.

**లిటిల్ పవర్ స్కూల్ ఆధ్వర్యంలో భారీ జెండాతో విద్యార్థులు ర్యాలీ**

సుండుపల్లి మండల కేంద్రంలో వెలిసిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్యం సాధించడానికి కృషిచేసి ప్రాణం త్యాగం చేసిన మహనీయుల వేషధారణతో భారీ భారత దేశపు త్రివర్ణ పతాక జెండాతో సుండుపల్లి మండల కేంద్రము నందు భారీగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల ఎమ్మార్వో ఆఫీస్ నందు, ఎంపీడీవో ఆఫీస్ నందు,పంచాయతీ ఆఫీస్ నందు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.



## రాజంపేట ఫైర్ ఆఫీసర్‌గా పీవి రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరణ

రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట ఫైర్ ఆఫీసర్ గా పీవీ రాధాకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఫైర్ ఆఫీస్ కు చేరుకున్న ఆయనకు సిబ్బంది గౌరవ వందనం చేశారు. పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రం నుంచి ప్రమోషన్ పై రాజంపేటకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కే.మాబు సుభాన్ కదిరికి వెళ్లారు.





## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### -ముఖ్యఅతిథిగా తహసీల్దార్ స్పందన

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేల్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం, ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మండల తాసిల్దార్ శ్రీమతి స్పందన,మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు మరియు ఈశ్వరయ్య ముఖ్య అతిదులుగా విచ్చేయడం జరిగింది. మొదటగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రవేశ ద్వారం దగ్గర నుంచి వచ్చినటువంటి ముఖ్య అతిథులకు మరియు కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు కు, మెంబర్లకు మరియు చిట్వేలు మానవతా సంస్థ ప్రతినిధులు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ ప్రతినిధులు ఇతర రాజకీయ ప్రముఖులకు స్కౌట్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో వేదిక వద్దకు స్వాగతం పలకడం జరిగింది. పాఠశాల కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు మరియు ముఖ్య అతిథులు అయినటువంటి మండల తాసిల్దారు మండల విద్యాశాఖ అధికారులు జాతీయ జెండా ఎగరవేసి, జెండా వందనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల తాసిల్దారు శ్రీమతి స్పందన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో బాగా చదువుకొని మీరు చదువుకున్న పాఠశాలకే ముఖ్య అతిథిగా వచ్చేస్తాయికి ఎదగాలని విద్యార్థులని ఆకాంక్షించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు మరియు ఈశ్వరయ్య మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుందని, ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులైనప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల పోరాటానికి ఫలితం ఉంటుందని, విద్యార్థులందరూ బాగా చదువుకుంటూ మంచి మార్గంలో ప్రయాణించాలని తెలిపారు. అలాగే చిట్వేలి మానవత సంస్థ ప్రతినిధి సాయి మాట్లాడుతూ మనిషి నుంచి దూరం చేయలేనిది విద్య ఒక్కటే అని విద్య ద్వారా మనిషి ప్రవర్తనలో మంచి మార్పు రావాలని విద్యార్థులకు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరాజు విద్యార్థులకు దేశభక్తి గురించి ప్రేరణాత్మక సందేశం ఇవ్వడం జరిగింది. 79వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు,చిత్రలేఖన పోటీలు మరియు ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో విజేతలకు తాసిల్దార్ స్పందన, మండల విద్యాశాఖ అధికారులు,మానవతా సంస్థ ప్రతినిధులు మరియు ఇతర రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు మెడల్స్ ఇవ్వడం జరిగింది. విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ గత పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని శ్రీమతి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో దేశభక్తిని చాటేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు,కమిటీ చైర్మన్ కమిటీ మెంబర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరాజు ,లారీ సుబ్బరాయుడు,రామా%శీ%జుల నాయుడు,వెంకట్ రెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మమ్మ ,చిట్వేలు మానవతా సంస్థ ప్రతినిధులు సాయి,జానీ, చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ తరపున పెంచలయ్య,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

– నిస్సార్ అహమ్మద్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లె వైసిపి కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని నిస్సార్ అహమ్మద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు,కార్యకర్తలకు,దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన ఎందరో మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి విధి అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ జాతీయ భావం పెరిగే విధంగా నడుచుకోవాలని సూచించారు. దేశం పట్ల గౌరవం,స్వాతంత్రం కోసం అమరులైన ఎందరో మహానుభావులు తలుచు కోవడం మన విధి అన్నారు. స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు గురించి భావితరాలకు తెలియజేయడం,వారిని ఆదర్శంగా తీసుకొని



దేశం కోసం పాటుపడాలని తెలియజేశారు. ఈ వేడుకలలో కౌన్సిలర్లు ఎన్. ఇర్ఫాన్ ఖాన్,రఫీ,సుధాకర్,వి. ఎస్. రెడ్డి,ఈశ్వర్ నాయక్, రాజేష్,మయూర్,రేవతి,మాధవరెడ్డి,అనంత మునిశేఖర్, సాంబ,మహేష్ బాబు,కేశవ,మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి,నూరుల్లా,వినుతా బాయి,శారదా రెడ్డి,వేణుగోపాల్, యాసిన్,అబ్దుల్లా,నారాయణరెడ్డి,నవాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

### - వైకాపా రాష్ట్ర మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి దండు శేఖర్ రెడ్డి ఔదార్యం

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్,ప్రాథమిక స్కూల్ విద్యార్థులకు సౌకర్యంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి,పూర్వ విద్యార్థి,ఎన్నారై దండు శేఖర్ రెడ్డి ఆర్ఓ ప్లాంటును వితరణ చేశారు. శుక్రవారం నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎంతో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పూర్వ విద్యార్థి అయిన దండు శేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. హైస్కూల్ హెచ్ఎం జి. శీనప్ప,రిటైర్డ్ హెచ్ఎం సుధాకర్ బాబు కోరిక మేరకు విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన ఆర్. ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని దండు శేఖర్ రెడ్డికి సూచించారు. వీరి విన్నపం మేరకు పూర్వ విద్యార్థిగా విద్యార్థులకు అవసరమైన ఆర్వో ప్లాంటును వితరణ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును దండు శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను హైస్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు. ఇక్కడే జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో దండు శేఖర్ రెడ్డి పాల్గొని,విద్యార్థులకు మంచి సందేశాన్నిచ్చారు. అనంతరం రిటైర్డ్ హెచ్ఎం సుధాకర్ బాబుని ఘనంగా సన్మానించారు.

